

# జిల్లా వ్యాప్తంగా 9900 రేషన్ కార్డులు పంపిణీ

జిల్లా వ్యాప్తంగా 9 వేల 900 నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నూతనంగా మంజూరైన 9 వేల900 రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు తద్వారా 34 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని నర్సాపూర్ నియోజకవర్గంలో 2 వేల500 రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు 13 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు




శనివారం 26 జూలై 2025 పేజీలు : 10

# ఉద్యోగులు సంఘటితం కావాలి



**ఉద్యోగుల** సమస్యల సాధన కోసం సంఘటితం కావాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవోభవన్లో సహకార శాఖ ఉద్యోగులు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ వ్యవస్థ ప్రమాదంలో ఉందని నిర్వీర్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉందని ఉద్యోగ వ్యవస్థను భావితరాలకు అందించి మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఉద్యోగులకు రాజ్యాంగపరంగా రావలసిన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘటితం కావాలన్నారు.

# కురుస్తున్న వర్షాలతో జాగ్రత్త!

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పాటించాల్సిన సూచనలను జగదేవపూర్ మండల వ్యవసాయ అధికారి వసంతరావు వివిధ పంటలతోపాటు మురుగునీటి నిల్వను అరికట్టడం పురుగుమందులు పిచికారి వంటి వ్యవసాయ పనులపై సనాలు సూచనలు చేశారు. – భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుండి మురుగు నీటిని తీసివేయాలి. – రాబోవు మూడు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. – ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షం సూచనలు ఉన్నందున రైతులు విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలు మరియు చెరువు కుంటలకు దూరంగా ఉండాలి.







# కురుస్తున్న వర్షాలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు









– ఏఓ వసంతరావు సలహాలను,సూచనలు

**జగదేవపూర్: జూలై 25(ప్రజాజ్యోతి)** ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పాటించాల్సిన సూచనలను జగదేవపూర్ మండల వ్యవసాయ అధికారి వసంతరావు వివిధ పంటలతోపాటు మురుగునీటి నిల్వను అరికట్టడం పురుగుమందులు పిచికారి వంటి వ్యవసాయ పనులపై సనాలు సూచనలు చేశారు.– భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుండి మురుగు నీటిని తీసివేయాలి.– రాబోవు మూడు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి.– ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షం సూచనలు ఉన్నందున రైతులు విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలు మరియు చెరువు కుంటలకు దూరంగా ఉండాలి.– రాష్ట్రంలో అక్కడక్కడా వివిధ జిల్లాల్లో ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలు ఉన్నందున రైతులు చెట్ల కింద నిలబడరాదు. మరియు పశువులు గొర్రెలు మేకలను చెట్ల కింద ఉంచరాదు.– అదేవిధంగా రైతులు చెట్ల కింద నిలబడరాదు. పశువులు గొర్రెలు మేకలను చెట్ల కింద ఉంచరాదు. – ప్రస్తుతం కురిసిన వర్షాన్ని ఉపయోగించుకొని వరి రైతులు పచ్చిరొట్ట పంటలను భూమిలో కలియ దున్ని దమ్ము చేసుకోవడం ప్రారంభించుకోవాలి. వరి....– నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు 120 125 రోజుల వరి రకాల నారుమళ్లు జూలై 31వ తేదీ వరకు పోసుకోవడానికి అనువైన సమయం.– 30 25 రోజుల వయస్సు ఉన్న మధ్య కాలిక మరియు స్వల్పకాలిక వరి రకాలను నాటు పెట్టుకోవాలి. – దీర్ఘకాలిక వరి రకాల నారు బాగా ముదిరి (50 రోజులు వయసు) ఆలస్యంగా నాటినప్పుడు ఆకు చివరాలను తృంచి వేసి కుదుర్ల సంఖ్యను పెంచి కుదురుకు ఆరు నుండి 8 మొక్కల చొప్పున నాటు వేయాలి. నత్రజని ఎరువులను సిఫారసు కంటే 25 శాతం పెంచి మూడు దఫాలుగా గాక రెండు దాపాలంటే 70 శాతం నాటే సమయంలో మిగతా 30 శాతం అంకురం దశలో వేసుకోవాలి. – వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు ఎకరాకు సరిపాయే నారుమడికి 800 గ్రాముల కార్బోఫూరాన్ 3 సిజి గుళికలను ఇసుకలో కలిపి చల్లినట్లయితే ప్రధాన పొలంలో పంటను 15– 20 రోజుల వరకు కొన్ని రకాల పురుగుల నుండి సద్వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్త పద్ధతిలో విత్తుకోవడం వలన సమయం మరియు పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు. – నాట్లు పెట్టిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు కాలిబాటను తీయడం వల్ల గాలి వెలుతురుగా బాగా ప్రసరించడంతో పాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది.– ముందస్తు చర్య నివారణ భాగంగా ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు మరియు ఉల్లికోడును నివారించుకోవచ్చును. పత్తి.... – ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రసాయనిక ఎరువులను పై పాటుగా 20 రోజుల మరియు 40 రోజుల వయసున్న పంటకు మొక్కల మొదల్లో 7–10 సెంటిమీటర్ దూరంలో పాదులు తీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్ప వలెను.– ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19–19–19 లేదా 10 గ్రా. యూరియా లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. – నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను నివారించుటకు మూడు గ్రాముల కాపర్ –ఆక్సీ క్లోరైడ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్మ్యాంకోజెట్ శిలీంధ్ర నాశక మందును లీటర్ నీటికి కలిపి బాగా తడిచేటట్లు వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.– పత్తి పంటలో వచ్చే గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి రెండు లేదా మూడు ఆకు దశలో ఉన్న కలుపు మొక్కలు 2మి.లీ క్విజలోఫాప్ ఇథైల్ పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందులను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. మొక్కజొన్న... – మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు. కాబట్టి పొలం నుండి నీటిని వెంటనే తీసివేయాలి. – అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదా రంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 15గ్రా. 19–19–19 లేదా 20 గ్రా డిఎపి మందును లీటర్ నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.– మొక్కజొన్న పంటను జూలై 31 తేదీ వరకు స్వల్పకాలిక రకాలను దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా విత్తుకొనుటకు అనుకూల సమయం.– మోకాలు ఎత్తు దశలో ఉన్న పైరు లో ఒక కిలో సున్నం మరియు తొమ్మిది కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవచ్చును.– వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత వర్షాధార పంటకు పైపాటుగా ఎకరాకు ఇరవై కిలోల యూరియా మరియు 15 కిలోల పొటాష్ ను వేసుకోవాలి. కంది...– ప్రస్తుత వాతావరణం పరిస్థితులు పంటలో పైటాప్తోర ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు రెండు గ్రాముల మెటలాక్సిల్ మందును లీటర్ నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి. కూరగాయలు...– టమాట వంకాయ మిరప మరియు బంతి పంటల నార్మల్ లోనారుమళ్ళ లో నారు కుళ్లు తెగులు నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటర్ నీటికి కలిపి నేల పూర్తిగా తడిసేటట్లు పిచికారీ చేయాలి.– ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుపచ్చ తెగుళ్లు సోకుటకు అనుకూలం. తెగులు నివారణకు ఒక గ్రా. కార్బెండజిమ్ లేదా ఒక మిల్లీలీటర్ ప్రోపికోనజోల్ మందును లీటర్ నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

## భీమా చెక్కులు అందజేత




చిన్న కోదూరు ప్రజా జ్యోతి న్యూస్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇబ్రహీంనగర్ బ్రాంచిలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకానికి గాను 436 రూపాయల పాలసీని చేసుకున్న వారు మాములు మరణం చెందినవారి నామిని కి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కులను అందజేయడం జరిగింది ఇట్టి సమావేశంలో ప్రతి ఒక్క ఖాతాదారులు తప్పకుండా ఇన్సూరెన్స్ లను చేసుకుంటే బాగుంటుందని !! బ్రాంచి మేనేజర్ రాజకుమార్ జీవన్ రెడ్డి ,దశరథంగ,రేఖా మేడం,క్యాషియర్ సుమన్ గారు మరియు బ్యాంక్ మిత్ర మనోజ్ కుమార్ పాల్గొన్నారు

## బిక్షాటనలు చేస్తున్న మహిళను బెదిరించిన గుర్తుతెలియని వ్యక్తులు



**హుస్నాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ కాంప్లెక్స్ లో చిన్న బాబుతో బిక్షాటన చేస్తూ తిరుగుతున్న ఓ మహిళకు 500 రూపాయలు ఇచ్చి ఆమె బాబును ఇవ్వాలని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించడం చర్చనీయాంశంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తుల బెదిరింపుతో మహిళ తన చిన్న బాబుతో ఏడ్చుకుంటూ బస్ స్టాండ్ కు చేరుకోగా గమనించిన ప్రయాణికులు బస్ స్టాండ్ సెక్యూరిటీ వెంకటేష్ కు, సిబ్బందికి సమాచారం అందించారు. వారు మహిళా చెప్పిన విషయాలను తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించగా బస్ స్టాండ్ చేరుకున్న బ్లూ కోటు సిబ్బంది కుమార్, సంపత్ మహిళను తరిగొప్పుల గ్రామానికి చెందిన కోమలగా గుర్తించారు. వెంటనే మహిళను, ఆమె చిన్న బాబును హుస్నాబాద్ బస్ స్టాండ్ లో తరిగొప్పుల మీదుగా జనగాం వెళ్ళే బస్ ను ఎక్కించి ఆ గ్రామానికి వెళ్తున్న ప్రయాణికులకు అప్పగించి పంపించారు. గ్రామానికి మహిళా చేరుకునే వరకు హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి మానిటరింగ్ చేశారు

# జిల్లా వ్యాప్తంగా 9900 రేషన్ కార్డులు పంపిణీ





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రతి ఒక్క పథకానికి రేషన్ కార్డు ప్రాముఖ్యత
ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 25.** జిల్లా వ్యాప్తంగా 9 వేల 900 నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నూతనంగా మంజూరైన 9 వేల900 రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు తద్వారా 34 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని నర్సాపూర్ నియోజకవర్గంలో 2 వేల500 రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు 13 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డ్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు ఇంకా ఎవరైనా రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు రైతు భరోసా కార్యక్రమం కూడా విజయవంతంగా చేసుకోవడం జరిగిందన్నారు జిల్లావ్యాప్తంగా 200 కోట్లకు పైగా రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు రెండు లక్షల అరవై రెండు వేల రైతులకు వారి ఖాతాలో రైతు భరోసా వేయడం జరిగిందన్నారు అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ ఇవ్వడం జరిగిందన్నారు 4 లక్షల అరవై ఎనిమిది వేల సిలిండర్లను సబ్సిడీపై ఇవ్వడం జరిగిందన్నారు వడ్డీ లేని రుణంలో భాగంగా 10,574 గ్రూపులకు 13 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు జిల్లా వ్యాప్తంగా 1,,27,000 కుటుంబాలకు లబ్ధి చేకూరింది అన్నారు రుణమాఫీ కూడా చేసుకోవడం జరిగిందన్నారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు తీసుకోవాలని తెలిపారు ప్రతి సబ్సిడీ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరిగా అవసరమని ఆరోగ్యశ్రీ కావాలన్నా రేషన్ కార్డు ఉండాలన్నారు రుణమాఫీ 40 శాతం మంది రైతులకు జరిగిందని మిగిలిన వారి యొక్క వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్ ను కోరారు వడ్డీ లేని రుణాలు నాలుగు నెలలు మాత్రమే వేయడం జరిగిందని 20 నెలలకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు కలెక్టర్ రాహుల్ రాజ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి చేతుల మీదుగా అందించారు రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా ఆర్డిఓ మైపాల్ ఎమ్మార్వో కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ మండల స్పెషల్ ఎఫ్ ఆర్ వో అర్చన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మండల ప్రముఖులు సయ్యద్ పాషా కాయిత లక్ష్మణ్ రఘు ప్రవీణ్ రెడ్డి సార రామ గౌడ్ దుర్గారెడ్డి పోల నవీన్ మహిపాల్ రెడ్డి వివిధ శాఖల అధికారులు మండల పరిధిలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో హామీ ఇచ్చిన పెన్షన్ల పెంపు వాగ్దానాన్ని నెరవేర్చాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి. మలిశెట్టి రవి



**అల్లాదుర్గం జులై 25 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటైన పెన్షన్ల పెంపు వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, వికలాంగుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు వితంతువు, వృద్ధాప్య, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచుతామని ఎన్నికల్లో వాగ్దానం చేసి 20 నెలలు గడుస్తున్న ఈ ప్రభుత్వం అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంపు అమలు చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆగస్టు 13న వికలాంగులతో భారీ ఎత్తున మహా గర్జన ఉంటుందన్నారు. దీనిపై మెదక్ జిల్లా సమావేశానికి ఈ నెల 28న మందకృష్ణ మాదిగ వస్తున్నారని పెద్ద ఎత్తున వికలాంగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్, మచ్చేందర్, నర్సింలు, శివకుమార్, బంజారా బేరి నాయకులు మోహన్ రాథోడ్, తుకారం, వికలాంగుల సంఘం నాయకులు కిష్టయ్య, మల్లేశం, రజక సంఘం నాయకులు దుర్గయ్య .కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.


# రక్తదానం చేయండి. ప్రాణదాతగా మారండి. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

ప్రముఖ సామాజిక సేవకర్త డి ఓంప్రకాష్



**కల్హే ర్. 25.జూలై. ప్రజా జ్యోతి.** కార్గిల్ విజయ్ దివస్ 26వ వార్షికోత్సవం సందర్భంగా దేశం కోసం అసువులు బాసిన వీర జవానుల యాదిలో దేశ సరిహద్దులో దేశం కోసం పోరాటం చేసే సైనికుల స్ఫూర్తితో రాయిపల్లి గ్రామంలో మొదటిసారిగా యూత్ ఫర్ హ్యూమానిటీ రాయిపల్లి యువత నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సహకారం తో లికార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని 26 జూలై న ఉదయం 9:30 నుండి రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నాము. హృదయ సంబంధిత సమస్యల నివారణకు, కొత్త రక్తం ఏర్పడి వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి అత్యవసర చికిత్సల కొరకు మన రక్తం ఉపయోగపడి మరొకరికి ప్రాణదానం అయ్యే అవకాశం ఉంది రక్తదానం వల్ల బలహీనం అవుతారు, రోగాలు వస్తాయి అనే అపోహలు తొలగించాలని మా ఈ ప్రయత్నం స్థలం: రైతు వేదిక రాయిపల్లి, మనూర్ మండలం, సంగారెడ్డి జిల్లా ఉదయం 9:30 గంటల నుంచి 12:30 వరకు.

# సీసీ కెమెరాలు అందజేత



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 25** మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకులు పోల నవీన్ కుమార్ 60 వేల రూపాయల విలువ గల 8 సీసీ కెమెరాలు కలెక్టర్ రాహుల్ రాజ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఒక్క సెట్టు కౌడిపల్లి పోలీస్ స్టేషన్కు ఒక సెట్ కౌడిపల్లి గ్రామానికి అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పోల నవీన్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఎస్సై రంజిత్ రెడ్డి గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ దుర్గారెడ్డి సార రామా గౌడ్ తదితరులు ఉన్నారు

# డిగ్రీ అడ్మిషన్లకు కొరకు మరో సదవకాశం

కళాశాల ప్రిన్సిపాల్ జి.నారాయణ



**కల్హే ర్. 25.జూలై. టప్రజా జ్యోతిటు** సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో గల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం విద్యార్థులకు మరో అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నారాయణ తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. డిగ్రీ అర్హత కలిగిన విద్యార్థులు దోస్త్ (దోస్త్) పాల్గొనవచ్చున్నారు. జూలై 25 నుండి 31 వరకు విద్యార్థులు దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని తమ వెబ్ ఆప్షన్లు నమోదు చేయవచ్చున్నారు. పూర్తి వివరాల కోసం కళాశాల ఆఫీస్ను సంప్రదించాలని సూచించారు.

# ఝరా సంఘం మండలంలోని బర్దిపూర్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన





సంగారెడ్డి , జులై 25 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి శుక్రవారం ఝరా సంఘం మండలం , బర్దిపూర్ గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల , ఉన్నత పాఠశాలల ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో సంబంధిత అధికారులకు సూచించారు .విద్యార్థుల పఠన సామర్థ్యం పెంపొందించాలని ఆదేశించారు . ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతిగదులు, ఉపాధ్యాయుల హాజరుపట్టిక ,విద్యార్థుల హాజరు,వంటి అంశాలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. తరగతి గది లను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు .విద్యార్థుల అభ్యస విధానాన్ని పరిశీలించారు .విద్యార్థులందరికీ యూనిఫారమ్స్ ,పాఠ్యపుస్తకాలు అందరికి అందాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. అలాగే ఇతర మౌలిక సదుపాయాల కల్పనపైనా ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ మాధురి , జహీరాబాద్ ఆర్ డి ఓ రామ్ రెడ్డి , సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన గుణాత్మక విద్యతో ఉత్తమ మార్కులు.

**విద్యకు క్రమశిక్షణ పరిశుభ్రత దోహదపడుతుంది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 25 మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన గుణాత్మక విద్యతో ఉత్తమ మార్కులు వస్తాయని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రతిరోజు ఉపాధ్యాయులు అడిగి తెలుసుకోవాలని భోజన నాణ్యతను పరిశీలించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కలిసి భోజనం చేయాలని అన్నారు అనంతరం తరగతి గదిలో విద్యార్థులను విద్యా సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించాలన్నారు పరిశుభ్రతపై ప్రధానంగా దృష్టి పెట్టాలని భోజనం చేసే ముందు చేతులు కడిగే విధానం తెలియజేస్తూ అవగాహన కల్పించారు సీజనల్ వ్యాధులకు కాకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని ప్రతి రోజు వేడి చేసి చల్లార్చిన త్రాగునీటినే త్రాగాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మజ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**తూప్రాన్ సీఐ రంగాకృష్ణ**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జూలై 25** భారీ వర్షాల పట్ల ప్రజలు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం వల్ల ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని రైతులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా గ్రామాలలో కరెంటు స్తంభాల పట్ల ప్రమాదం ఉంది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా రోడ్డు మీద, నీటిలో విద్యుత్ తీగ పడి ఉంటే ఆ తీగను తొక్కడం, వాహనాలు నడపడం చేయొద్దన్నారు.కరెంటు బోర్డులో స్విచ్ఛ్‌లను తడి చేతులతో ఆన్ చేయొద్దు.ఎక్కడైనా కనెక్షన్ తెగినా, అతుకులు ఉన్నా వెంటనే వాటిని మార్చుకోవాలని, ఒక వేళ ఎక్కడైనా తెగిపడినట్లు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా తడిసిన గోడలకు కూడా కరెంటు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా రైతులు జాగ్రత్త వహించాలన్నారు.అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

## పారదర్శకంగా సర్దుబాటు చేయాలి

**పి ఆర్ టి యు జిల్లా శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు తాళ్ల శ్రీనివాస్, సామ్యా నాయక్**



**మెదక్ (ప్రజాజ్యోతి)** అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమున్న చోట సబ్జెక్టు, కాంప్లెక్స్ వారిగా మండల జిల్లా స్థాయిలో సర్దుబాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించినట్టు పి ఆర్ టి యు మెదక్ జిల్లా శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు తాళ్ల శ్రీనివాస్, సామ్యా నాయక్ తెలిపారు.శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా శాస్త్రీయంగా సర్దుబాటు గైడ్లైన్స్ ప్రకారం చేయాలని పిఆర్ టియు శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రము సమర్పించమన్నారు.అదనంగా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేటప్పుడు అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలలను ప్రాధాన్యత క్రమంలో సర్దుబాటు చేయాలన్నారు.ప్రాథమిక పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను, ఉన్నత పాఠశాలలో ఎస్జిటిలను సర్దుబాటు చేయడం జరిగింది దానిని పునర్ పరిశీలించాలని కోరినట్టు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు సర్దుబాటుకు వెళ్లేందుకు సుముఖంగా ఉంటే అవకాశం కల్పించాలన్నారు. కొంతమంది ఉపాధ్యాయులకు సర్దుబాటు విషయంలో అన్యాయం జరిగిందని పునర్ సమీక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు శోభారాణి, సంతోషి కుమారీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీదే విజయం.



**అల్లాదుర్గం జూలై 25 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీదే విజయం ఖాయమని ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు.. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని మార్కండేయ మందిరంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి పార్టీ అంటేనే అభివృద్ధి అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదర్శ పాలనలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో బిజెపి పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, తెలంగాణలో సైతం బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. సందర్భంగా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో మెజార్టీ స్థానాలు బిజెపి గెలిచేలా కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ వర్గ కౌన్సిల్ సభ్యులు యాదగిరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణ, నాయకులు కాల రాములు, బాల్రాజ్, రమేష్, యాదగిరి గణేష్, భూమి రెడ్డి, తదితరులున్నారు.

# బి ఆర్ ఎస్ నేతలు ఏ మొహం పెట్టుకొని వచ్చారు.

కాంగ్రెస్ తోనే
ఎన్నో ఏళ్ల కల ఫలించింది
సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం( ప్రజాజ్యోతి) గత పది సంవత్సరాల లో ఏ ఒక్క నిరుపేదకు రేషన్ కార్డు అందించని టిఆర్ఎస్ నేతలు ఏ మొహం పెట్టుకొని రైతు వేదికల దగ్గరికి వచ్చారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ సెగ్మెంట్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రశ్నించారు. శు క్రవారం నాడు మండల కేంద్రం కొల్చారంలో 765 డి మెదక్ హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో ఎన్నో ఏళ్ల నిరీక్షణ నెరవేరిందన్నారు. బంగారు తెలంగాణ చేస్తామని చెప్పిన గత పాలకులకు ప్రజలు దూరమయ్యే పరిస్థితి నెలకొంది కనుకే అర్థం గాని అయోమయం లో బి ఆర్ ఎస్ మా ప్రభుత్వం చేసిన పనులను వివరించి ఓట్లను అడుగుతామన్నారు. చెప్పుకోవడానికి మీరు ఏం చేసారని అయన విమర్శించారు. అనంతరం 4 లక్షల 88 వేల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, మహేశ్వర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పల్లి చందు, మాజీ సర్పంచులు గజినీ వెంకట్ గౌడ్,నాగరాణి నర్సింలు, ఆశన్న గారి శ్రీశైలం, మన్నే శ్రీనివాస్,మాదవి శ్రీశైలం, లక్ష్మీపతి,దన్ రాజ్,విఠల్ గౌడ్,కుమార్ గౌడ్, లక్ష్మయ్య, యాదగిరి, శివకుమార్ గౌడ్,వసురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొంద కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,వెంకట్ గౌడ్ పహాడ్, సుధాకర్, అశోక్, పిఎసిఎస్ చైర్మన్ మంద నాగయ్య, జలాల్పూర్ ఉపసర్పంచ్ పాండు,ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కొప్పుల యేసు,రాజు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యోగులు సంఘటితం కావాలి

టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్
ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు
సహకార శాఖ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ గౌడ్
సహకార శాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం
నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక
జిల్లా అధ్యక్షులుగా ఆరేళ్ల రామ గౌడ్

**మెదక్ (ప్రజాజ్యోతి) ఉద్యోగుల** సమస్యల సాధన కోసం సంఘటితం కావాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవోభవన్లో సహకార శాఖ ఉద్యోగులు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ వ్యవస్థ ప్రమాదంలో ఉందని నిర్వీర్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉందని ఉద్యోగ వ్యవస్థను భావితరాలకు అందించి మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఉద్యోగులకు రాజ్యాంగపరంగా రావలసిన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘటితం కావాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ తో కలిసి వారికి నియమకా పత్రాలు అందజేశారు. అంతకుముందు సహకార శాఖ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సహకార శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించామన్నారు. సమస్యల సాధన కోసం టీఎన్జీవో



సంఘం ఏ పిలుపునిచ్చిన సహకార శాఖ ఉద్యోగులు ముందు వరుసలో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నిర్మల రాజకుమారి, సహకార శాఖ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి రాజవర్ధన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, డిసిఒ కరుణ, నర్సాపూర్ యూనిట్ అధ్యక్షులు శేషాచారి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.ఏ నూతన కార్యవర్గం ధ్యక్షులుగా ఆరేళ్ల రామ గౌడ్,కార్యదర్శిగా సంగమేశ్వర్, కోశాధికారిగా యాకూబ్ అలీ, ఉపాధ్యక్షులుగా బట్టి రాధాకృష్ణ, శ్రీకాంత్, పూర్ణచందర్, సంయుక్త కార్యదర్శిగా భరత్ కృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజేష్, ప్రచార కార్యదర్శిగా మోహన్, కార్యవర్గ సభ్యులుగా దినేష్ కుమార్, శివకుమార్, సత్యనారాయణలు ఎన్నికయ్యారు.

## మిరుదొడ్డి లో 26న మెగా హెల్త్ క్యాంప్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మిరుదొడ్డి :జూలై 25 (ప్రజా జ్యోతి)** ఉచిత హెల్త్ మెగా క్యాంప్ ను మిరుదొడ్డి పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అఖిల్ రాజ్ ఫౌండేషన్ సభ్యులు అస్క స్వామి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సంబంధించిన కరపత్రాన్ని



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈనెల 26 శనివారం రోజున ఆర్యవైశ్య భవన్లో ఉదయం 9 గంటల నుండి జరుగుతుందని తెలిపారు. సభ్యులు అస్క స్వామి మాట్లాడుతూ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో లో భాగంగా గుండె శాస్త్రం, ఎముకల విభాగం, నేత్ర వైద్యం, గైనకాలజీ, దంత వైద్యం, మెదడు నరాల శాస్త్రం, శిశు వైద్యం, మొదలైన క్యాంపులు కిమ్స్, లిటిల్ వన్, మొదలగు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికిగాను మిరుదొడ్డి మండల చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క హెల్త్ క్యాంప్ లో దాదాపు పది రకాలైన వ్యాధులకు వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మెడిసిన్ అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల ఐలయ్య, పసులకాడి రమేష్, నక్క రాములు, రాజు, కుమార్, రాము, మద్దెల నరేష్, అల్లిబిల్లి కుమార్, చాకలి భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తాం

మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి , జూలై 25 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మునిపల్లి మండలం , కంకోల్ లో కూరగాయల మార్కెట్ పశువుల సంత ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. శుక్రవారం గ్రామానికి చెందిన ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంకోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో సెల్ఫీ ఫోటో కార్యక్రమం




**హుస్నాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో సెల్ఫీ ఫోటో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగసారం వెంకటయ్య మాట్లాడుతూ సెల్ఫీ పాయింట్ అంటే ఫోటో దిగడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశం అని పాఠశాలలో జరిగే వేడుకలు సమావేశాలు ఏర్పాటు చేసే సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగడం జరుగుతుందన్నారు. పాఠశాలకు వచ్చే అధికారులు,ముఖ్య అతిథులతో కలిసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫోటోలు దిగు కూడలి అని ఈ సెల్ఫీ పాయింటు పీఎం శ్రీ పథకం కింద ఈ పాఠశాలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సెల్ఫీ పాయింట్ ద్వారా ప్రత్యేకంగా సందర్భాలలో ఫోటోలు తీసుకోవడానికి ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకోవచ్చునని, బాలల దినోత్సవం, సైన్స్ డే, గణతంత్ర దినోత్సవం, స్వతంత్ర దినోత్సవం ఇతర ఉత్సవాల సందర్భంగా ఈ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగవచ్చునని విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. ఉన్నత వ్యక్తులతో పరిచయాలు కలుగుతాయని, వాటిని విద్యాకారక మాధ్యమాలలో షేర్ చేసుకోవచ్చునని, ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద దిగిన ఫోటోలు జ్ఞాపకంగా ఉంటాయని, ఈ సెల్ఫీ పాయింటు విద్యార్థులకు ప్రేరణ వేదికగా ఉపయోగ పడుతుందని, సెల్ఫీ పాయింటు విద్యా సంబంధిత కార్యక్రమాల ఫోటోలతో కూడి ఉంటుందని, ఉపాధ్యాయు లతో, అతిథులతో, అధికారులతో దిగిన సెల్ఫీ ఫోటోలు ఎప్పటికీ జ్ఞాపకంగా మిగిలిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హాఫ్ మారథాన్ నిర్వహించడం గొప్ప విషయం

ఈ రన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

ఏసీపీ రవీందర్ రెడ్డి



**సిద్ధిపేట, జులై 25: ప్రజాజ్యోతి:** ఈ నెల 27వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే హాఫ్ మారథాన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించనున్న హాఫ్ మారథాన్ టీ షర్ట్ లను సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, జిల్లా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు రంగాచారితో కలిసి ఏసీపీ రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను కూడా రన్నింగ్, కబడ్డీ పోటీల్లో పాల్గొని ఛాంపియన్ గా విషయమని.. ప్రతిరోజు రన్నింగ్, వాకింగ్ చేయడం అనేది చాలా అవసరం అన్నారు. శారీరకంగా, మానసికంగా బలంగా లేకపోవడం వల్ల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి రన్నింగ్ రేసులు సమాజానికి ఎంత ఉపయోగపడతాయన్నారుశారీరక వ్యాయమం చేయకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని ఏసీపీ తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ తమ సంపూర్ణ సహకారం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఈ హాఫ్ మారథాన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. ఆరోగ్య సిద్దిపేట గా మార్చాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం హాఫ్ మారథాన్ నిర్వహిస్తున్నామని, యువకులు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండే విధంగా అనేక అవగాహన రన్నింగ్ కార్యక్రమాలు నిర్వహించమని అన్నారు మా పోరాటం డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ పైన నిరంతరం ఉంటుందని తెలిపారు యువకులు ఏదో ఒక వ్యాయామం వ్యాపకంగా గా అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ రన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కౌన్సిలర్ బ్రహ్మం, సీనియర్ జర్నలిస్ట్ లు సంజీవరెడ్డి, పాండు, బబ్బూరి రాజు, రంగధాంపల్లి శ్రీను, రమణారావు, ఎన్.రాజు, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు నిమ్మ కృష్ణారెడ్డి,రమేష్, అశోక్, రాజిరెడ్డి హరికృష్ణ, గోపాల్ శ్రావణ్ లింగారెడ్డి వీరన్న పాల్గొన్నారు.

# కేరళ హైస్కూల్ విద్యార్థుల క్షేత్ర పర్యటన





**హుస్నాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థునీ, విద్యార్థులు శుక్రవారం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి గల విద్యార్థినీ, విద్యార్థులు అందరిని వ్యవసాయదారుడైన మోహన్ వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి వరి నాట్లు ఏ విధంగా వేస్తారు, వ్యవసాయం దిగుబడి రావడానికి ఏ తెలుసుకోవడం అదేవిధంగా పిల్లలు నాట్లు వేసే కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగిందన్నారు. రోజు పిల్లలు స్కూల్లో నాలుగు తీసుకెళ్లి ప్రాక్టికల్ గా చూపించడం ద్వారా పిల్లలకు రైతు కష్టం ఏ విధంగా ఉంటుందనేది తెలియ చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా మూడు రోజుల క్రితం తయారు చేసిన విత్తన బంతులను కానుగా, చింత, తంగేడు , వేప, మొదలగునవి తయారుచేసి అటవీ ప్రాంతంలో చల్లడం జరిగిందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడే సమయంలో విత్తన బంతులను చల్లడం ద్వారా అవి మొలకెత్తి చెట్లుగా మారి ప్రకృతి సమతుల్యానికి దోహదపడతాయని పిల్లలకు ఇది ప్రాక్టికల్ గా చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ, కార్రెస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేటలో శ్రావణ మాసం సందడి వచ్చేసింది.



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 25:** శివ్వంపేట మండల కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సంతోషిమాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సంతోషిమాత అమ్మవారి కి పంచామృతాలు, పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేకం పూజలు చేశామని పూజారి శాస్త్రుల శ్రీ హర్ష తెలిపారు.ఈ సందర్భంగా పూజారి శాస్త్రుల శ్రీ హర్షశర్మ మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో శ్రావణ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. మహావిష్ణువుకు ప్రీతికర మైన మాసం ఇది.అన్ని శుభకార్యాలకు శ్రావణం అనుకూలం మహిళలు వ్రతాలు ఆచరిస్తారని అన్నారు.సంతోషిని మాత అమ్మవారికి భక్తులు పలు విధ ద్రవ్యాలు, గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి, రకరకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి ధూప, దీపం, పండ్లు, ఫలాలు నైవేద్యం సమర్పించి మంగళహారతి సమర్పించారు. సంతోషి మత రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో చలో వేములవాడ!!



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 25:** రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఘనవిజయం సాధించిన సందర్భంగా వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు 20 వాహనాలలో మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం రామాయంపేట, నర్సాపూర్, కౌడిపల్లి, వెల్దుర్తి, శివ్వంపేట, కొల్చారం, తదితర మండలాల నుంచి మున్నూరు కాపు కులస్తులు వేములవాడ తరలి వెళ్లారు. ఎంకె సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రమాణ స్వీకార మహోత్సవ సభ ముగిసిన తర్వాత వేములవాడలోని శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామిని,అలాగే బద్ది పోచమ్మ ఆలయాల్లో అమ్మవారిని, స్వామి వారి దర్శించుకొని ఆలయాల్లో ఆయన కార్యవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంఘం యొక్క కమిటీలను వేసుకొని గ్రామీణ స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. వీలైనంత త్వరలోనే సభ్యత్వ నమోదు,గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకం చేపడతామన్నారు. ప్రస్తుత రాజకీయ సమాజంలో మున్నూరు కాపుల పాత్ర చాలా తక్కువగా ఉన్నదని ప్రభుత్వాలు మనల్ని చిన్న చూపు చూడడం తగదని, రాబోయే రోజులలో మన సత్తా మన సమ్మేళనం ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చల్ల నరేందర్, దేమే యాదగిరి,వీర్ కుమార్,పద్మ రాజశేఖర్, ఏ మల్లేశం, జి మహేష్,ఏ కుశయ్య,ఏ రాజు,లతో పాటు కుల పెద్దలు, సంఘ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

– బీజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం



**జగదేవపూర్: జూలై 25(ప్రజాజ్యోతి)** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొట్టాల మల్లేశం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి రోజురోజుకు బలోపేతం అవుతుందని అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు చూస్తారని చెప్పారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సీట్లను బిజెపి గెలుపు పొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో యువత స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, బిజెపి పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందన్నారు.

# 26న మెగా హెల్త్ క్యాంప్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





**మిరుదొడ్డి :జూలై 25 (ప్రజా జ్యోతి)** ఉచిత హెల్త్ మెగా క్యాంప్ ను మిరుదొడ్డి పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అఖిల్ రాజ్ ఫౌండేషన్ సభ్యులు అస్క స్వామి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈనెల 26 శనివారం రోజున ఆర్యవైశ్య భవన్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యులు అస్క స్వామి మాట్లాడుతూ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో లో భాగంగా గుండె శాస్త్రం, ఎముకల విభాగం, నేత్ర వైద్యం, గైనకాలజీ, దంత వైద్యం, మెదడు నరాల శాస్త్రం, శిశు వైద్యం, మొదలైన క్యాంపులు కిమ్స్, లిటిల్ వన్, మొదలగు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికిగాను మిరుదొడ్డి మండల చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క హెల్త్ క్యాంప్ లో దాదాపు పది రకాలైన వ్యాధులకు వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మెడిసిన్ అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల ఐలయ్య, పసులకాడి రమేష్, నక్క రాములు, రాజు, కుమార్, రాము, మద్దెల నరేష్, అల్లిబిల్లి కుమార్, చాకలి భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ హైస్కూల్ విద్యార్థుల క్షేత్ర పర్యటన





**హుస్నాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థునీ, విద్యార్థులు శుక్రవారం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి గల విద్యార్థినీ, విద్యార్థులు అందరిని వ్యవసాయదారుడైన మోహన్ వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి వరి నాట్లు ఏ విధంగా వేస్తారు, వ్యవసాయం దిగుబడి రావడానికి ఏ విధంగా మెలకువలు తీసుకోవాలి అన్న విషయాన్ని రైతును అడిగి తెలుసుకోవడం అదేవిధంగా పిల్లలు నాట్లు వేసే కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగిందన్నారు. రోజు పిల్లలు స్కూల్లో నాలుగు గోడల మధ్య చదువుకోవడమే కాకుండా వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి ప్రాక్టికల్ గా చూపించడం ద్వారా పిల్లలకు రైతు కష్టం ఏ విధంగా ఉంటుందనేది తెలియ చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా మూడు రోజుల క్రితం తయారు చేసిన విత్తన బంతులను కానుగా, చింత, తంగేడు , వేప, మొదలగునవి తయారుచేసి అటవీ ప్రాంతంలో చల్లడం జరిగిందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడే సమయంలో విత్తన బంతులను చల్లడం ద్వారా అవి మొలకెత్తి చెట్లుగా మారి ప్రకృతి సమతుల్యానికి దోహదపడతాయని పిల్లలకు ఇది ప్రాక్టికల్ గా చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ, కారెస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటనలు చేస్తున్న మహిళను బెదిరించిన గుర్తుతెలియని వ్యక్తులు

**హుస్నాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ కాంప్లెక్స్ లో చిన్న బాబుతో బిక్షాటన చేస్తూ తిరుగుతున్న ఓ మహిళకు 500 రూపాయలు ఇచ్చి ఆమె బాబును ఇవ్వాలని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించడం చర్చనీయాంశంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తుల బెదిరింపుతో మహిళ తన చిన్న బాబుతో ఏడ్చుకుంటూ బస్ స్టాండ్ కు చేరుకోగా గమనించిన ప్రయాణికులు బస్ స్టాండ్ సెక్యూరిటీ వెంకటేష్ కు, సిబ్బందికి సమాచారం అందించారు. వారు మహిళా చెప్పిన విషయాలను తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించగా బస్ స్టాండ్ చేరుకున్న బ్లూ కోటు సిబ్బంది కుమార్, సంపత్ మహిళను తరిగొప్పుల గ్రామానికి చెందిన కోమలగా గుర్తించారు. వెంటనే




మహిళను, ఆమె చిన్న బాబును హుస్నాబాద్ బస్ స్టాండ్ లో తరిగొప్పుల మీదుగా జనగాం వెళ్ళే బస్ ను ఎక్కించి ఆ గ్రామానికి వెళ్తున్న ప్రయాణికులకు అప్పగించి పంపించారు. గ్రామానికి మహిళా చేరుకునే వరకు హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి మానిటరింగ్ చేశారు.

## భీమా చెక్కులు అందజేత



**చిన్న కోడూరు ప్రజా జ్యోతి న్యూస్:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇబ్రహీంనగర్ బ్రాంచిలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకానికి గాను 436 రూపాయల పాలసీని చేసుకున్న వారు మాములు మరణం చెందినవారి నామిని కి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కులను అందజేయడం జరిగింది ఇట్టి సమావేశంలో ప్రతి ఒక్క ఖాతాదారులు తప్పకుండా ఇన్సూరెన్స్ లను చేసుకుంటే బాగుంటుందని !! బ్రాంచి మేనేజర్ రాజకుమార్ జీవన్ రెడ్డి ,దశరథంగ,రేఖా మేడం,క్యాషియర్ సుమన్ గారు మరియు బ్యాంక్ మిత్ర మనోజ్ కుమార్ పాల్గొన్నారు

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో సెల్ఫీ ఫోటో కార్యక్రమం




**హుస్నాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో సెల్ఫీ ఫోటో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగసారం వెంకటయ్య మాట్లాడుతూ సెల్ఫీ పాయింట్ అంటే ఫోటో దిగడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశం అని పాఠశాలలో జరిగే వేడుకలు సమావేశాలు ఏర్పాటు చేసే సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగడం జరుగుతుందన్నారు. పాఠశాలకు వచ్చే అధికారులు,ముఖ్య అతిథులతో కలిసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫోటోలు దిగు కూడలి అని ఈ సెల్ఫీ పాయింటు పీఎం శ్రీ పథకం కింద ఈ పాఠశాలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సెల్ఫీ పాయింట్ ద్వారా ప్రత్యేకంగా సందర్భాలలో ఫోటోలు తీసుకోవడానికి ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకోవచ్చునని, బాలల దినోత్సవం, సైన్స్ డే, గణతంత్ర దినోత్సవం, స్వతంత్ర దినోత్సవం ఇతర ఉత్సవాల సందర్భంగా ఈ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగవచ్చునని విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. ఉన్నత వ్యక్తులతో పరిచయాలు కలుగుతాయని, వాటిని విద్యాకారక మాధ్యమాలలో షేర్ చేసుకోవచ్చునని, ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద దిగిన ఫోటోలు జ్ఞాపకం గా ఉంటాయని, ఈ సెల్ఫీ పాయింటు విద్యార్థులకు ప్రేరణ వేదికగా ఉపయోగ పడుతుందని, సెల్ఫీ పాయింటు విద్యా సంబంధిత కార్యక్రమాల ఫోటోలతో కూడి ఉంటుందని, ఉపాధ్యాయు లతో, అతిథులతో, అధికారులతో దిగిన సెల్ఫీ ఫోటోలు ఎప్పటికీ జ్ఞాపకంగా మిగిలిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.